150) గౌళ

ప॥ ఏడనుందురో తాము యెన్నికెపౌజులు దాటి- । రాడకాడే పొడచూపె రాహా మేలు ॥

చ॥ యెలమి స్వప్నమనేయెడపుజావడిలో । వొలిసి జీవుడు కొలువున్నపుడు ।
వెలినున్న చైతన్యవిధులదొరలచేతి- । యలబలము గాన మహా మేలు ॥

చ॥ ఉప్పడమయి దేహమనేవూర బెద్దచావడి । ఉప్పతిల్లి దేహి కొలువున్నపుడు ।
చప్పుడుతో నింద్రియవిషయపరివారము । అప్పుడు పొరాడుదురు ఆహా మేలు ॥

చ॥ అక్కడ నిదురలనేఅంతఃపురాల కేగి । వుక్కున భోగాన నాత్మ వున్నపుడు ।
యెక్కువశ్రీవేంకటేశ యెవ్వరూ నాడకబోరు । అక్కడా నీవే వుందు వాహా మేలు ॥